తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి    వికారాబాద్
ఆదివారం
29 జూన్ 2025
పేజీలు : 08



### సీనియర్ జర్నలిస్ట్ స్వేచ్ఛ మరణం
## ప్రాతికేయ లోకానికి తీరని లోటు
### పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ



**హయత్ నగర్, జూన్ 28 (జనం సాక్షి) :** సీనియర్ జర్నలిస్ట్ స్వేచ్ఛ మరణం ప్రాతికేయ లోకానికి తీరని లోటు ని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. స్వేచ్ఛ ఉద్యమ కుటుంబం నుంచి వచ్చి తెలంగాణ మలిదశ పోరాటంలో జర్నలిస్టుగా కీలక పాత్ర పోషించి, జర్నలిజం రంగంలో కీలక వ్యక్తిగా ఎదిగిందని వారు అన్నారు. తన ఇంట్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం జరిగిందని, స్వేచ్ఛ మరణాన్ని పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఆమె తల్లిదండ్రులు తెలిపారని వారు అన్నారు. వైవాహిక జీవితంలో కొన్ని సమస్యలు ఎదుర్కొని వివాహ బంధం నుండి దూరంగా ఉందని, ధైర్యానికి మారు పేరైన స్వేచ్ఛ అదే ఫీల్డ్ లో ఉన్న పూర్ణచందర్ అనే వ్యక్తితో సన్నిహితంగా ఉండేదని, తన మరణానికి అతనే కారణమని సన్నిహితులు చెబుతున్నారని. ఈ విషయంలో పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ చేసి నిజాన్ని వెలికి తీయాలని, నేరస్తులు ఎంతటి పలుకుబడి గలవారైనా అరెస్టుచేసి చట్టబద్ధంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ, చైతన్య మహిళా సంగం కన్వీనర్ బి జ్యోతి, డి సరూప లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్,28(జనం సాక్షి) :** హైదర్ షా కోట్ జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదులు నిర్మిస్తున్న ఫ్రాంక్లిన్ టెంప్లేషన్, రౌండ్ టేబుల్ సంస్థ లను హర్షించదగ్గ విషయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ హైదర్ షాకోట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను ఆయన 16వ వార్డు ఇంచార్జి టింకు రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి హైదర్ షా కోట్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల అదనపు గదులు, స్మశాన వాటిక అభివృద్ధి పనులు సీసీ రోడ్లు డ్రైనేజీ, ఎర్రకుంట చెరువు మొదలగు అభివృద్ధి పనులను ఆధునిక హంగులతో తీర్చిదిద్ది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు జరిపించామని మాజీ డిప్యూటీ మేయర్ వివరించారు.




### పిజెఆర్ వంటి మహానాయకుడిని గౌరవించే
# సంస్కృతి కాంగ్రెస్‌ది
### సీఎం రేవంత్‌రెడ్డి

**శేరిలింగంపల్లి, జూన్ 28 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు పిజెఆర్‌కు తెలంగాణ చరిత్రలో శాశ్వత స్థానం ఉండాల ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ లక్ష్యంతోనే గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వైపు నిర్మించిన స్టేజ్-2 ఫ్లైఓవర్‌కు పిజెఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

182.72 కోట్ల రూపాయల వ్యయంతో 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో 6 లేన్‌ల బై-డైరెక్షనల్ ఫ్లైఓవర్‌ను శనివారం మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ నుంచి కొండాపూర్ వైపు నిర్మితమైన ఈ ఫ్లైఓవర్‌కు మాజీ సిఎల్పి నేత, తెలంగాణ కాంగ్రెస్ కీలక నాయకుడు పి. జనార్ధన్ రెడ్డి (పిజెఆర్) పేరు పెట్టడం చారిత్రాత్మక మని అన్నారు. పిజెఆర్ ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఐదుసార్లు శాసనసభ్యుడిగా, మంత్రిగా, సీఎల్పీ నేతగా సేవలందించి, పేదలు, కార్మికుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మచ్చలేని నాయకుడని సీఎం గుర్తు చేశారు. ఈ ఫ్లైఓవర్‌కు పిజెఆర్ పేరు పెట్టడం ఆయనకు దక్కిన నిజమైన గౌరవమని వివరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యుడు అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, ఈ నామకరణం పిజెఆర్‌కు సముచిత గౌరవమని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి రూపంలో తెలంగాణకు మరో గొప్ప నాయకుడు లభించాడని కొనియాడారు.

ఈ ఫ్లైఓవర్ హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య సులభమైన రాకపోకలకు వీలు కల్పిస్తుందని, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ప్రయాణికులకు సౌకర్యం, ఇంధన ఆదా, సమయ ఆదా కలిగిస్తుం దని వారు పేర్కొన్నారు.

నగరంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ట్రాఫిక్ రహిత సమాజం కోసం ప్రభుత్వం ఫ్లైఓవర్‌ల నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, డిప్యూటీ మేయర్ మోతే శోభన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోడుప్పల్లో సిమ్ లయన్ ఫిట్నెస్ జిమ్‌ను ప్రారంభించిన నేతలు





**బోడుప్పల్-జనంసాక్షి:** బోడుప్పల్ లో కొత్తగా ఏర్పాటు చేసిన సిమ్ లయన్ ఫిట్నెస్ జిమ ను శనివారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణం గా జిమ్ల ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, సిమ్లయన్ ఫిట్నెస్ జిమ్ నిర్వాహకులు జయసింహ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి ,మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కల్యాణ్ కుమార్,సీసా వెంకటేశ్ గౌడ్, సీనియర్ నాయకులు కొత్త కిశోర్ గౌడ్, పులకండ్ల జంగా రెడ్డి, దానగల్ల యాదగిరి, మోదుగ శేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి, పి.హరినాథ్ రెడ్డి, చెంచల నర్సింగరావు, గోపు రాము.వంగేటి ప్రభాకర్ రెడ్డి. రాపోలు ఉ పేందర్. ఎం.డి.గఫూర్, భూపతి సారయ్య, బీజేపి నాయకులు గోనె శ్రీనివాస్, రాపాలనర్సింగరావుయాదవ్, తుప్పత్ అనంద్. ఎనుగులక్ష్మయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




## జాతీయ సెమ్స్ ఓలంప్యాడ్ పరీక్షలో స్టేట్ 4వ ర్యాంకు సాధించిన నవీన ఆదర్శ విద్యార్థి హారిక

**కొడంగల్, జూన్28 (జనం సాక్షి):** జాతీయ సిమ్స్ ఓలంపాడ్ ఫౌండేషన్ వారు మార్చ్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఒలంపాడు పోటీ పరీక్షలు నిర్వహించారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన ఆడిటోరియంలో సిమ్స్ ఫౌండేషన్ డైరెక్టర్, రామ్ చందర్ రెడ్డి ట్రస్మ్టా స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్ రెడ్డి, స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించిన నవీన ఆదర్శ విద్యార్థిని హారికను ప్రావిణ్య పురస్కార్ అవార్డు ,మమెంటో, మెడల్ , శాలువాతో సన్మానించి అభినందించారు. అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజును విశేష పురస్కార్అవార్డుతో ,సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో. సిమ్స్ ఫౌండేషన్ డైరెక్టర్, రామ్ చందర్ రెడ్డి గారు, ట్రస్ట్ మా స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ ఎన్ రెడ్డి గారు, వివిధ స్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలాజీ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ



**అల్వాల్, జూన్ 28(జనంసాక్షి):** అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుభ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ నిర్వాహకులు, భక్తుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ప్రతి శనివారం స్వామివారి పూజలో పాల్గొని ఆధ్యాత్మిక శాంతి పొందాలని నిర్వాహకులు భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# ఆర్టీసీ టూర్ ప్యాకేజీకి విశేష స్పందన

**బోడుప్పల్ జూన్ 28 (జనంసాక్షి):** దేవాలయాల దర్శనాలకు ఆర్టీసీ ప్రవేశ పెట్టిన టూర్ ప్యాకేజీకి విశేష స్పందన లభించినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. దేవాలయాల దర్శనాలకు ఆర్టీసీ ప్రవేశ పెట్టిన ప్యాకేజీలో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి లోని పలు కాలనీల నుండి 3 బస్సులలో ప్రయాణికులతో కలిసి ఆమే దైవ దర్శనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఈనెల 27 నుండి చెంగిచెర్ల నుంచి ఉప్పల్ మీదుగా ముచ్చింతల్‌లోని అనంతపద్మనాభ స్వామి ఆలయం, కొత్తూరు మీదుగా షాద్ నగర్‌లోని రామలి ంగేశ్వం స్వామి దేవాలయం, అమ్మపల్లిలోని సీతారామ స్వామి ఆలయం, వెండికొండ లోని వెండికొండ సిద్ధేశ్వర స్వామి దేవాలయాల సందర్శనానికి ప్రత్యేక ప్యాకేజీలతో బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. 30నుంచి 40 మంది ప్రయాణి



కులు ఉంటే.. వారి కాలనీ వద్ద నుంచే బస్సుబయలు దేరుతుందని చెప్పారు. పెద్దలకు రూ.600, పిల్లలకు రూ.300 ఛార్జీలు ఉంటాయని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ అందిస్తున్న దేవాలయాల దర్శనాల ప్యాకేజీని భక్తులు విని యోగించుకోవాలని తెలిపారు. వివరాలకు డిపో మేనే జర్‌చెంగిచెర్ల సెల్ నెంబర్ 7893088433 సంప్రదించాలన్నారు.

## ఉప్పల్ రింగ్ రోడ్లో వాహనదారులకు అవగాహన



**ఉప్పల్ జూన్ 28 (జనంసాక్షి):** రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు ఉప్పల్ రింగ్ రోడ్లో హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. రూల్స్ పాటించాలని సూచించారు. బైక్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరిస్తామని వాహనదారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఎచ్ నాగరాజు, ఇన్స్పెక్టర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం

### – కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్



**కేశంపేట, జూన్ 28 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అపర్నిశలు కృషి చేయడం జరుగుతుం దన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మండలంలో మొత్తం 745 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని వివరించారు. మంజూరైన ఇండ్లలో 500 లకు పైగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్ట డం జరుగుతుం దన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకే నిర్మాణా న్ని చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న పార్టీకి ప్రజలం తా అండగా ఉండాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిది

- బాపల్లితండా మాజీ సర్పంచ్ మోత్యా నాయక్

**బొంరాస్ పేట, జూన్ 28 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించేందుకు ఉపయోగపడుతుందని బాపల్లితండా మాజీ సర్పంచ్ మోత్యా నాయక్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇన్ఛార్జి తిరుపతి రెడ్డి సహకారంతో బాపల్లితండాకు చెందిన పవర్ తుల్చి బాయికి మంజూరైన రూ. 60,000, పవర్ రమణిబాయికి మంజూరైన రూ.2,50,000



విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసిలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపల్లి సంతోష్ నాయక్, హన్యా నాయక్ ఉన్నారు.

## రేషన్ కార్డులు ఇవ్వాలని వినతిపత్రం అందజేత



**ఉప్పల్ జూన్ 28 (జనంసాక్షి):** అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, దళారులను అరికట్టాలని, రేషన్ షాపులలో సరుకులను సక్రమంగా అందజేయాలని సిపి యం నేతలు డిమాండ్ చేశారు. రేషన్ బియ్యం అమ్ముకుంటున్న డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉప్పల్ సివిల్ సప్లై ఆఫీసు యందు ధర్నా నిర్వహించి ఏఎస్ఓ సంధ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, సభ్యులు ఊర్మిళ పాల్గొన్నారు.

## సంస్కృతి స్కూల్ ఆధ్వర్యంలో

# అంగన్వాడీ పిల్లలకు కుర్చీల పంపిణీ

**కుత్బుల్లాపూర్ జూన్ 28 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లోని రాజీవ్ గృహకల్పలో గల సంస్కృతి పాఠశాల ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు శనివారం కుర్చీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కోలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణలు హాజరై అంగన్వాడి విద్యార్థులకు కుర్చీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ అంగన్వాడీ విద్యార్థులకు కుర్చీలను అందజేసిన సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజును అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు చేయూతను అందించిన సంస్కృతి



యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జగద్గిరిగుట్ట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడి విద్యార్థులకు అండగా నిలవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, స్థానిక నాయకులు మహంకాళి, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీనివాస్, అంగన్వాడీటీ చర్లురాధిక, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



**కేశంపేట్, జూన్ 28 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నిర్దవెళ్ళి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ నాయకులు, గ్రామస్థులు షాద్‌నగర్ ఆర్టీసీ డిపో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో షాద్ నగర్ పట్టణానికి వెళ్లే కళాశాల విద్యార్థులు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కళాశాలలకు వెళ్లేందుకు గ్రామం నుండి ఉదయం, సాయంత్రం వేళల్లో కాలినడకన లేమామిడి గ్రామానికి వెళ్ళి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షాకాలం కావడంతో విద్యార్థులు మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిపో మేనేజర్ ఉష కు పరిస్థితిని వివరించి, డిపో సిఐ సుధాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి ఆమేర్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి , నాయకులు అవ్వారి ఉమాపతి , శ్రీశైలం, ఖాజా పాషా ఉన్నారు.

## ఆలయ అభివృద్ధి ప్రదాతకు అశ్రునివాళి

- కీ.శే. బర్కం లక్ష్మణాచారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం ,జూన్ 28 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం నందు కీ.శే. బర్కం లక్ష్మణాచార్యులు ఒకప్పటి ఆలయ ప్రధాన పూజారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం బర్కం ఫణిరాజు చారి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో శనివారం వందనాలు కార్యక్రమం నిర్వహించి, ఆలయ పూజారి బర్కం లక్ష్మణచారి చిత్రపటానికి పలువురు భక్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలయ భక్తులు మాట్లాడుతూ.... 20 ఏళ్ల కిందట ఆలయానికి సరిగా మట్టి దారి కూడా లేని సమయంలో ఇక్కడ పూజలు నిర్వహించి, ఎందరో మంది భక్తులకు ఈ గుడిని పరిచయం చేసి, ప్రతినిత్యం పూజలు చేస్తూ జనాల నాకర్షించే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ఆ జన్మ బ్రహ్మచారిగా ఉంటూ పూర్తి సమయం దేవాలయానికి కేటాయించి స్వతహాగా దేవాలయంపై నిర్మాణాలు, ఇంకా భక్తుల సహకారంతో అనేక దేవాలయ అభివృద్ధి పగలు ఆయన హయాంలో జరిగినట్లు వివరించారు. దేవాలయాన్ని ఇంత అభివృద్ధి చేసిన లక్ష్మాచారి ఈరోజు మా మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆలయ అభివృద్ధి ప్రదాతకు అశ్రునివాళి ఘటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెలమోని రవీందర్, శ్రీనివాస చారి, సోప్పరి లక్ష్మణ్, సూరమోని బాబు, బి.లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, శంకర్, భాస్కర్ రెడ్డి, కప్పురి అంజయ్య, సంజయ్, నాగరాజు, శాంతమ్మ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కవాతు : సీఐ శ్రీధర్ రెడ్డి





- శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించా

**బొంరాస్ పేట,జూన్ 28(జనంసాక్షి):** శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజల్లో పోలీసులు ఉన్నారనే ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే కవాతు నిర్వహించడం జరిగిందని కోడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తుంకీమెట్ల గ్రామంలోని ప్రధాన చౌరస్తా గుండా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడంగల్ ఎస్సై సత్యనారాయణ, బొంరాస్ పేట ట్రైని ఎస్సై మోహన్ కృష్ణ ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ముష్కి చెరువులో మురుగునీరు

# చేరకుండా అధికారులు చర్యలు చేపట్టాలి



**రాజేంద్రనగర్, జూన్28 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ముష్కిచెరువులో కి మురికి నీరు చేరకుండా చెరువు చుట్టూ కట్టిన కట్టలను తొల గించి చెరువును పునరుద్ధరించాలని మై హోమ్ అవతార్ హల్మార్క్ విసినియా కమ్యూనిటీ వాసులు మణికొండ మున్సిపాలిటీ కమిషనర్‌కు మేనేజర్ శ్రీధర్ ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు లేఖలో ముష్కి చెరువు లోకి మరుగు నీరు చేరడం వలన విపరీతంగా దుర్గంధం దోమలు వల్ల స్థానిక కాలనీవాసులు విష జ్వరాలతో తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, అలాగే ప్రభుత్వ నిధులతో ధృవంష స్వచ్ఛంద సంస్థ వారు అభివృద్ధి పేరుతో చేసే కార్యక్ర మాలు చెరువు కి, ప్రకృతికి చుట్టు పక్కల వారికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని అన్నారు. మా కమ్యూనిటీల సీసీ డ్రైనేజీనీ ధ్వంసం చేసి దానిలోకి మురికి నీరుని పంపడం వల్ల ఒండ్రు, బురద చేరుకొని మా కమ్యూనిటీలో రోడ్డు మీద పడే వర్షం నీళ్ళు వెళ్లడానికి అడ్డంకుగా తయారైందని చెరువు ఎంట్రన్స్ దగ్గర విపరీతమైన మట్టి పోసి భారీ ఎత్తున రోడ్డు గేట్లు పెట్టడంతో హనుమాన్ టెంపుల్ నుండి చెరువు బయట ఉన్నటువంటి నీరు చెరువులోకి వెళ్లలేక మా రోడ్లోకి వచ్చి అక్కడ బురద దుమ్ము ధూళి కి కారణంగా మారిందని, చెరువు చుట్టూ కట్టకట్టి, ఎఫ్టిఎల్ ప్రాంతం నుంచి నీరు రావడానికి అడ్డంకులు కలిగించారు. చెరువులోకి మురికి నీరుతో నింపి మా చుట్టుపక్కల ఉన్న కమ్యూనిటీలకి కాలనీలకి పెద్ద ఎత్తున నష్టం చేకూర్చే కుట్ర జరుగుతుందని ఈ సమస్యపై మణికొండ మున్సిపా లిటీ,హెచ్ఎండిఏ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని చెరువులోకి మురుగు నీరు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి కూడా తీసుకు వెళ్తామని కమ్యూనిటీ వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి , నాయకులు శ్రవణ్ కుమార్ మై హోమ్ అవతార్, హల్మార్క్ విసినియా కమ్యూనిటీ వాసులు పాల్గొన్నారు.

## పరిసరాల పరి శుభ్రత - మన అందరి బాధ్యత

**– కొప్పుల నర్సింహ్మా రెడ్డి**




**హయత్ నగర్, జూన్ 28 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ పరిధి లోని కాస్మోపాలిటన్ కాలనీ చైతన్య భారతి హై స్కూల్‌లో ఎన్టమాలజీ శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హాజరైనారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల స్కూల్ విద్యార్థు లకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థినులు దోమ వేషధారణలను, దోమ కాటు వలన వచ్చే రోగాల ప్లకార్డుల ప్రదర్శనలను వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంట్లో ఉండే చెట్ల తొట్లలలో సంపుల లో, బంగ్లా లపై నీటిని నిల్వ ఉంచకూడదనీ ఒక వేళ నీటిని నిల్వ ఉంచితే అందులో దోమలు తయారై రోగాల బారి న పడతారని వారు సూచించారు. వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవనశైలి, శుభ్రత, సరైన ఆహారపు అలవాట్ల పై విద్యార్థు లకు ప్రత్యేక సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని, "పరిసరాల పరి శుభ్రత – మన అం దరి బాధ్యత" వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య భారతి హై స్కూల్ ప్రిన్సిపల్ భాస్కర్, చంద్రిక, రమేష్, ఎన్టమాలజీ ఏఈ రవీంద్రనాథ్ రెడ్డి, సిబ్బంది, పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మానం



**షాబాద్, జూన్ 28 (జనంసాక్షి):** ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత వారి సొంతం విద్యార్థుల విజయాలే వారి సంపదగా సంతోషపడే ఉపాధ్యాయులు పదవి విరమణ పొందిన సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని అంతిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా మిట్ట రవీందర్, షాబా ద్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా ప్రభాకర్ రెడ్డి విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన సందర్భంగా ఎంపీడీవో అపర్ణ, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో పిఆర్‌టియుటిఎస్ షాబాద్ మండల శాఖ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటి ఎస్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ మైదానం పరిశీలన



**షాబాద్, జూన్ 28 (జనంసాక్షి):** షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మైదానంలో ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరామ్ నిర్వహించబోతున్న షాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరవుతున్న సందర్భంగా శనివారం క్రీడా మైదానాన్ని పరిశీలించిన గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... క్రీడ లతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత గెలుపు దిశగా క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అలాగేలిచిన విజేతల కు బహుమతులు అందజేయబడునని తెలుపుతూ మొదటి విజేతగా నిలిచిన వారికి లక్ష రూపాయల నగదు తోపాటు ట్రోఫీ, రెండవ విజేతగా నిలిచిన వారికి 50 వేల రూపాయలతో పాటు ట్రోపీ, మూడవ విజేతగా నిలిచిన వారికి 25 వేల రూపాయలతో పాటు ట్రోఫీ, నాలుగవ విజేతగా నిలిచిన వారికి 15 వేల రూపాయలతో పాటు ట్రోఫీ అందించడం జరుగుతుందని, అలాగే బెస్ట్ బ్యాట్ మాన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్ లకు కూడా ట్రోఫీ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు రాహుల్ గుప్తా, సత్యం యాదవ్, గౌరీశ్వర్ ముదిరాజ్, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

**– అలియాబాద్ మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్**



**శామీర్ పేట(జనంసాక్షి):** మున్సిపల్ వ్యాప్తంగా మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అలియాబాద్ మున్సి పల్ కమి షనర్ కె చంద్రశేఖర్ అన్నారు. 100రోజుల కార్యక్రమంలో భాగం గా శనివారం అలియాబాద్ మున్సిపాలిటీ మజీద్ పూర్ ప్రజయ్ హోమ్స్ కాలనీ వాసులతో తడి పొడి చెత్త పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగామాట్లాడు తూ.. తడి పొడి చెత్త వేరుచేసి ఆటోలోనే వేయ్యాలని సూచించారు. కాలనిలో నెల కొన్న సమస్య లను విడతల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ వేణుగోపాల్, మున్సిపల్ అధికా రులు శ్రీనివాస్, ప్రజయ్ హోమ్స్ కాలనీ సెక్రటరీ లక్ష్మారెడ్డి, కాలనీ వాసులు శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నాందార్ పూర్ నుండి విజయవాడ కనకదుర్గ

## సన్నిధికి వెళ్లిన ఒగ్గు కళాకారులు

- నేడు అమ్మవారికి బంగారు బోనం సమర్పించి ఒగ్గు ప్రదర్శన



**బొంరాస్ పేట,జూన్ 28(జనంసాక్షి):** తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బొంరాస్ పేట మండలం నాందార్ పూర్ గ్రామా నికి చెందిన ఒగ్గుడోలు కళాకారుల బృందం మొత్తం 20 మంది ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని విజయవాడ కనకదుర్గమ్మ సన్నిది కి వెళ్లారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆది వార ం ఉదయం 10 గంటలకు బంగారు బోనం సమర్పించి ఓగ్గు డొలు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు ఒగ్గు బీరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ,కిష్టప్ప ఉన్నారు.

### సాహెబ్ నగర్ స్మశాన వాటికను

## అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

- మొద్దు లచ్చి రెడ్డి



**హయత్ నగర్, జూన్ 28 (జనంసాక్షి):** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ లోని స్మశాన వాటిక ను అత్యాధునికం గా అభివృద్ధి చేయాలని గతంలో జోనల్ కమిషనర్ కి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా సంబంధిత జిహెచ్ఎంసి ఇంజ నీరింగ్ ఈ ఈ రమేష్ బాబు, డి ఈ దామోదర్ రావుతో కలిసి కార్పొ రేటర్ స్మశానవాటిక ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ మాట్లాడుతూ స్మశానవాటికను అభివృద్ధి చేసేందుకు అని విధా లుగా కృషిచేస్తానని, మంచినీటి బోరు, రోడ్లు, మూత్రశాలలు, పెయి ంటింగ్, చుట్టూ మొక్కలను నాటించాలని కావాల్సిన వసతుల ఏర్పాటుకు కృషి చేస్తామని వారు తెలిపారు. త్వరలో నే స్మశాన వాటి క అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, ఇంజనీరింగ్ ఏ ఈ గోపాలకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, స్మశానవాటిక సూపర్వైజర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి విరాళం

- షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్, జూన్ 28 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మన్మారిలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం కోసం రెండు లక్షల రూపాయల విరాళం గ్రామ ఆల య కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లా డుతూ... దైవ ప్రార్థనకు మించిన ప్రశాంతత ఎక్కడ దొరకదు అని అన్నారు. పురాతన ఆలయాలను పరిరక్షించుకుంటూ నూతన ఆల యాల నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు పుల్లన్న గారి శ్రీనివాస్ రెడ్డి, రాములు, కావలి యాదయ్య, కందివనం అనంతయ్య గౌడ్, నర్సింలు,పాల్గొన్నారు.